6
గురువారం
2026 ఆగస్టు 13
హైదరాబాద్



తెలుగు దినపత్రిక
# తపస్వి - క్రీడా / సినిమా
( టీ మీడియా అనుబంధం )



# వచ్చే ఏడాదే రిటైర్మెంట్ ?




టీ మీడియా, ఆగస్టు 13:
సౌతాఫ్రికా స్టార్ డేవిడ్ మిల్లర్, 2027 వన్డే ప్రపంచకప్‌ను లక్ష్యంగా పెట్టుకున్నారు. 37 ఏళ్ల మిల్లర్, సొంతగడ్డపై జరగే ఈ మెగా టోర్నీలో ఆడటమే తన్న ప్రధాన ధ్యేయమని వెల్లడించారు. ఇప్పటివరకు 178 వన్డేలు ఆడిన మిల్లర్, ఒక ఐసీసీ ట్రోఫీతో కెరీర్‌ను ముగించాలనే కోరికతో ఉన్నారు.

సొంతగడ్డపై ప్రపంచకప్ గెలిచి ఇసీసీ ట్రోఫీల కరువు తీర్చడమే లక్ష్యం!

## మిడిలార్డర్ ఫినిషర్ పాత్ర నాకొక గర్వకారణం

ఒత్తిడి సమయంలో మ్యాచ్‌ను ముగించడద సాధారణం కాదు. ఈ నైపుణ్యాన్ని సాధించడానికి ఎన్నో ఏళ్లు పట్టింది. లీగ్ టోర్నీలు ఎన్నో ఆడినా, జాతీయ జట్టు తరఫున మ్యాచ్‌ను గెలిపించడడ ఇచ్చే తృప్తి వేరే ఏదీ ఇవ్వదు. నా నైపుణ్యంపై నాకు పూర్తి సమ్మకం ఉంది. చివరి వరకు జట్టుకు సేవలందిస్తా.



## జోంటీ రోడ్స్ ఆసక్తికర వ్యాఖ్యలు

భవిష్యత్తులో ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ల సంఖ్య తగ్గొచ్చు. కానీ వన్డే ఫార్మాట్ ఎప్పటికీ అంతరించదు. టీ20 వచ్చిందని టెస్ట్ క్రికెట్ అంతరించదనుకున్నాం, కానీ ఇప్పుడు అది మరింత బలంగా ఉంది. అభిమానులు ఫార్మాట్ ఏదైనా సరే మైదానానికి వస్తూనే ఉంటారు.

# ఎన్టీఆర్ భుజానికి శస్త్రచికిత్స

జూనియర్ ఎన్టీఆర్ భుజానికి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయిది. సికింధాబాదే కిమ్స్ ఆసుపత్రిలో బుధవారం ఆపరేషన్ చేశారు. ఎన్టీఆర్ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. 2-3 నెలల్లో పూర్తిగా కోలకుంటారని తెలిపారు.



## హెల్త్ బులిటెన్ ముఖ్యంశాలు

- శస్త్రచికిత్స విజయవంతం
- ఆరోగ్యం నిలకడగా ఉంది
- ప్రస్తుతు రిహాబిలిటేషన్ జరుగుతుంది
- పూర్తిగా కోలుకోవడానికి 2-3 నెలల సమయం

## సినిమాపై ఎఫెక్ట్

ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో తెలక్కక్కుతున్న 'డ్రాగన్' సినిమాపై ఈ గాయం ప్రభావం చూపే అవకాశం ఉంది. 3 నెలలపాటు షూటింగ్‌కు దూరంగా ఉండాల్సి ఉంటుంది. దీంతో శ్రీలంకలో ప్లాన్ చేసిన కీలక షెడ్యూల్ నిలిచిపోయింది. అయితే, హీరో సన్నివేశాలు మినహా మిగతా నటీనటులపై చిత్రీకరణ కొనిసాగగించే అవకాశం ఉంది.

> ఎన్టీఆర్ త్వరగా కోలకుని మళ్లీ షూటింగ్‌లో పాల్గొనాలని అభిమానులు ఆకాంక్షస్తున్నారు.

# ఆఫ్ఘనిస్తాన్‌తో టీ20 సిరీస్ ప్రకటించిన బీసీసీఐ

భారత క్రికెట్ జట్టు వచ్చే నెల అఫ్ఘానిస్తాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ అఫ్ఘానిస్తాన్ ఆతిథ్యం ఇస్తోంది. అయితే భద్రతమల దృష్ట్యా ఈ మ్యాచ్‌లు భారత్‌లోనే జరగనున్నాయి. మూడు మ్యాచ్‌లు కూడా ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరగనున్నాయి. ఈ మేరకు బీసీసీఐ పూర్తి షెడ్యూల్‌ను ప్రకటిఎంది.




> అఫ్ఘానిస్తాన్ క్రికెట్ ఎదుగుదలకు బీసీసీఐ అరధణా ఉంటుంది. మ్యాచ్‌లను విజయవంతం చేయడానికి కలిసి పనిచేస్తాం.
> – మిడఈస్ మంధ్ధాస్, బీసీసీఐ అధ్యక్షుడు

> ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు బలంగా ఉన్నాయి. వీలైనన్ని ఎక్కువ ద్వైపాక్షిక సిరీస్‌'లు ఆడేలా ప్రణాళికలు చేస్తున్నాం. – దేవబ్రిత్ సైకియా, బీసీసీఐ సెక్రటరీ

## సిరీస్ షెడ్యూల్

| తొలి టీ20 | రెండో టీ20 | మూడో టీ20 |
|---|---|---|
| సెప్టెంబర్ 13 | సెప్టెంబర్ 15 | సెప్టెంబర్ 17 |
| (ఆదివారం) | (మంగళవారం) | (గురువారం) |
| ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం | ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం | ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం |